జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ ప్రారంభం

విశాలాంధ్ర-గోకవరం: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించే లక్ష్యంతో గోకవరం ఏర్పాటుచేసిన జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల తరగతి గదులను స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, దాసరి రమేష్, దాసరి తమన్న దొర, వరసాల ప్రసాద్, పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, దాసరి చినబాబు, కంచర్ల నరసింహమూర్తి, బత్తుల నానాజీ, నాగులకొండ గాంధీ, ముమ్మిడివరపు నారాయణ, పసుమర్తి బుజ్జి, మడికి మైనర్ బాబు, నరాలశెట్టి నరసయ్య కొలిపాకల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర-కాకినాడ: ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నెలవారి సమావేశం ఆదివారం ఉదయం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టి అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌కు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మాణా రంగంలో ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, జీఎస్టీ పేరుతో విపరీతంగా ధరలు పెంచుతున్నారని, ఇసుక, సిమెంట్, స్టీల్, ప్లంబింగ్, టైల్స్, మార్బుల్స్, తదితర రేట్లపై అధిక ధరలు పెంచుతున్నారని, సామాన్యుడి ఇల్లు నిర్మాణం కల కలగానే మిగిలిపోతుందని, ముడి సర్కుల ధరలు పెంచడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అర్ధాలతో అలమటిస్తూ ఇంటికే పరిమితం అవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్మాణా రంగంలో ఉన్న ముడిసరకుల ధరలు నియంత్రించాలని ప్రసాదన్నారు. సెస్ రూపంలో వసూలు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తన వ్యక్తిగత స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కొరకు, ప్రచార ఆర్భాటాలకు వాడుకుంటుందని, సంక్షేమ బోర్డులో నిధులు మావని, మా నిధులు మాకే ఖర్చు చేయాలని, లేకుంటే 2024 ఎన్నికలలో భవన నిర్మాణ కార్మికులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతూ గద్దె దించుతారని ప్రసాద్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మీ సలహాదారులచే సలహా తీసుకుని భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన అన్ని పథకాలు తెలంగాణ రాష్ట్రం వల్లే ఆంధ్ర రాష్ట్రంలో కూడా వర్తించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ప్రసాద్ అన్నారు. సమావేశంలో ఏసు, సత్యనారాయణ, ధర్మరాజు, రామకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరోగమనంలో రాష్ట్రాభివృద్ధి: పెందుర్తి

విశాలాంధ్ర-సీతానగరం: వైసీపీ పాలనలో తిరోగమనంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలో సీతానగరం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ముఖ్య అతిథిగా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ నాలుగు సవంత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రం ఏమి అభివృద్ధి చెందింది అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో నిత్య అవసర వస్తువులు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని, దీనితో సామాన్యులకు బ్రతుకు భారంగా మారాయని అవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని ప్రజలు అదికారంలోకి తీసుకొని రావాలని అప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి అచ్చియ్య, గద్దె సురేష్, వెంకన్న, రమేష్, రాజానగరం నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మద్దతు ధరకు కొబ్బరి కాయలు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-మామిడికుదురు: మార్కెట్లో కొబ్బరి కాయలు ధరలు దారుణంగా పతనమైన దృష్ట్యా నాఫెడ్ కేంద్రాల ద్వారా నేరుగా మద్దతు ధరకు కొబ్బరి కాయలు కొనుగోలు చేయాలని రాజోలు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్ కోరారు. కొబ్బరి కొనుగోలుతో ఏమాత్రం ప్రయోజనం లేదని కొబ్బరి కాయల నుండి వచ్చే కొబ్బరి దిగుబడి తయారీకి అయ్యే ఖర్చులను అంచనా వేసి కొబ్బరి కనీస మద్దతు ధర నిర్ణయించ లేదని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వము క్వింటాలుకు 10,860 రూపాయలు నిర్ణయించిందని ఆ ప్రకారం కొబ్బరి కాయకు వచ్చే ధర రైతుకు ఏ మాత్రం గిట్టుబాటు కాదని అన్నారు. అందువల్ల కొబ్బరి కాయలకు మద్దతు ధర కల్పించి నేరుగా కొబ్బరి కాయలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల దోమ వల్ల పంట దిగుబడులు బాగా తగ్గిపోయి. కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కొబ్బరి తయారీకి ఆధునిక విధానాలు మనకు లేవని దీంతో కొబ్బరి తయారీ రంగం పూర్తిగా మూతపడిపోయిందని, ఈ నేపథ్యంలో రైతులు కొబ్బరి తయారీ చేసి కొబ్బరిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజక వర్గ తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి అప్పారి వెంకటేశ్వరరావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు పెచ్చెట్టి భాస్కరరావు, కంచి విశ్వనాథం, ఇంటి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-చాగల్లు: ఎన్టీఆర్ ట్రస్ట్ వారి కోడూరి సుబ్బారావు మరియు రామకృష్ణ జ్ఞాపకార్థం కోడూరి శ్రీనివాస్ సహకారంతో చాగల్లు మండలం నెలటూరు గ్రామంలోని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం కొత్తపల్లి రవికుమార్ ప్రారంభోత్సవం చేశారు. వైద్య శిబిరంలో రాజమండ్రి జిఎస్ఎల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు వివిధ రకాల సంబంధించి సుమారు 12 వందలు మందికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, జొన్న గడ్డ చౌదరి, కోడూరి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల హరిబాబు, కరుటూరి సతీష్, వేగి చిన్న , చాగల్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పిచ్చుకల సత్తులు మదర్ తెరిసా ఫౌండేషన్ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్ గ్రామ బీసీ నాయకులు శ్రీనివాస్, పొట్రు సిద్దు పొట్రు కృష్ణ మోహన్ తాళ్ళూరి ప్రసాద్ లైన్స్ క్లబ్ సభ్యులు స్థానిక వైద్య సిబ్బంది కోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-అమలాపురం: మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని ఆధ్వర్యంలో సంఘ సభ్యులు చేత బండారులంకలో ఇళ్ళు దగ్ధమై నిరాశ్రయులైన ఐదు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన తమ సంఘం దానిలో భాగంగానే అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, ఈ సేవా కార్యక్రమంలో తమ సంఘ సభ్యులు తమ సొంత డబ్బులు వేసుకుని సమకూర్చడం జరిగిందని అధ్యక్షురాలు రజని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామరాజుపేట సంఘ సభ్యులు తాళ్ల సుబ్బలక్ష్మి, తాళ్ల లలిత రవి, పోతురాజు ప్రభావతి, ముత్తాబత్తుల వరలక్ష్మి, జనిపెల్ల ఝాన్సీ, జనిపెల్ల సీత, జనిపెల్ల దుర్గ, జనిపెల్ల మేరీ, నామాడి ధనలక్ష్మి, నామాడి శిరీష, తాళ్ల నాగలక్ష్మి, తాళ్ల మాధవి, తాళ్ల పద్మలతో పాటు అనాతవరం సంఘ సభ్యులు జంగా తనూజ, జంగా జ్యోతి, బీర నాగదుర్గ, బీర లావణ్య తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఊబలంక ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

విశాలాంధ్ర-రావులపాలెం: ఊబలంక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ సర్వీసులు ఫ్యామిలీ కాన్సెప్ట్(ఇంటింటికి డాక్టర్)సర్వీసులు ఎలా అందుతున్నాయో గర్భిణీ స్త్రీలను వైద్య సిబ్బంది నెలలో ఎన్నిసార్లు పరీక్షలు నిర్వహిస్తున్నారు. వారికి రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి వారికి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారు అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి ఆరా తీశారు. శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు సరైన సమయంలో అందుతున్నాయి లేనిది రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ డెలివరీ రూమ్‌ను, ల్యాబ్ వార్డును తనిఖీ చేశారు. డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు అలసత్వం లేకుండా తమ సేవలు అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హసీనా, సిహెచ్ఓ కాంతమ్మ, ఎంపీఈఓలు ఎంఎస్ఎస్ సాయిరాం, పిడిడి బిషప్, పిహెచ్ఎన్ అనురాధ, సూపర్వైజర్ శామ్యూల్ రాజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వాడపల్లి వెంకన్న కల్యాణం

విశాలాంధ్ర-ఆత్రేయపురం: కోనసీమ తిరుపతి వాడపల్లిలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి, అండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం భాగంగా శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కళ్యాణ మహోత్సవం కావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు ఝామున సుప్రభాత సేవతో ప్రారంభమైన స్వామి సేవలు అభిషేకానంతరం స్వామి వార్ని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి రమేష్ రాజు ఆధ్వర్యంలో ఆలయ ఈఓ ముదునూరి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలను మేళతాళాలు, వేద మంత్రాలు, అశేష భక్త జన నడుమ అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీప కాంతులతో పూల దండల అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామి వైభవంగా జరిగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో ఈ ఆలయం అలరారుతుంది. గ్రామ పురవీధుల్లో రెండు గంటలు పాటు రథాన్ని వేలాదిమంది భక్తులతో కన్నుల పండువగా మడవీధుల్లో విహరింపజేశారు. తొలుతగా అమ్మవారిని శ్రీవారిని ఊరేగింపుగా తోడ్కొని వచ్చి ఎదుర్కోలు మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథోత్సవాన్ని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కల్యాణోత్సవం రథోత్సవం శనివారం రోజున రావడంతో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. దానికి తగ్గట్టుగా చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, పోలీస్‌లు, ఇతరులు పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

మళ్లీ పోటీ చేయండి: వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-అమలాపురం: అమలాపురం పట్టణ వైసీపీ సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయకుల సమావేశంలో మళ్ళీ మంత్రి విశ్వరూప్ పోటీ చేయాలని అందరూ ముక్త కంఠంతో కోరారు. తొలుత ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీరు పోటీ చేస్తే గెలుపు తథ్యం అని అన్నారు. మంత్రి కుమారుడు శ్రీకాంత్ పోటీచేస్తాడు అన్న ప్రచారానికి తెర దింపుతూ పట్టణ నాయకులు విశ్వరూప్ పోటీ చేయాలని గట్టిగా కోరారు. మీకు వున్న మంచి పేరు ప్రఖ్యాతులు గెలుపుకు రాచబాట అవుతాయని వారందరూ అన్నారు. మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ కలిసి కట్టుగా అందరూ కష్టించి పని చేయాలన్నారు. విజయం నల్లేరు మీద బండిలా సాగుతుందన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, చెల్లుబోయిన శ్రీనివాస్, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి భరత్ భూషణ్, గోవ్వాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు గురువులు మార్గదర్శకులు

విశాలాంధ్ర-కాకినాడ: ప్రతి ఒక్కరికి జీవితంలో విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని ,అయితే మక్కువతో ప్రయత్నించినప్పుడే సఫలమవుతారని అన్నవరం దేవస్థానం బోర్డు మెంబర్ కర్రీ బామిరెడ్డి, శ్రీవివేకానంద వివేకానంద ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల కస్పాండెంట్ బి సరోజినీ తెలిపారు. ఇంద్ర పాలెంశ్రీ వివేకానంద స్కూల్ 31వ, మధురానగర్ బ్రాంచ్ వార్షికోత్సవం, గ్రాడ్యుయేషన్-2023 వేడుకలను కాకినాడ సూర్య కళామందిర్‌లో ఘనంగా నిర్వహించారు. తొలిత వారు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అభిరుచికి తగిన లక్ష్యం ఎంచుకొని దానిని చేరేందుకు అనువైన మార్గంలో ముందుకు సాగాలన్నారు. 31 సంవత్సరాలుగా శ్రీ వివేకానంద విద్యా సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సామాన్యులకు సైతం అందుబాటులో విద్యనందించాలి లక్ష్యంతో శ్రీ వివేకానంద విద్యాసంస్థలు పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతూ మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు : గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో 1 నుంచి10వ తరగతి విద్యార్థులు పాఠశాలతో తమ అనుబంధాన్ని, ఉపాధ్యాయులు అందించిన తోడ్పాటును వివరిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్య, సంగీత, హాస్య, ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంద్రపాలెం ప్రిన్సిపల్ సిహెచ్ వివిఎస్ కృష్ణమూర్తి, మధురానగర్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర-కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని వివేకానంద పార్కులో గల గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 2.4.2023 ఆదివారం నాడు చదవటం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయంలో గల వివిధ రకములైన పుస్తకములను విద్యార్థులకు పాఠకులకు ప్రదర్శనగా ఉంచడం జరిగింది. చదవటం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు టి దీపిక-ప్రపంచ ప్రసిద్ధ జానపద కథలు, కే నిఖిలేష్ తెనాలి రామకృష్ణ కథలు పుస్తకములను చదవడం జరిగింది. లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీలకు అభినందన

విశాలాంధ్ర-రావులపాలెం: రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సమావేశం ఊబలంక గ్రామంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సమావేశంలో రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్‌లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించినందుకు వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే ఎమ్మెల్యేల ఓటింగ్ నుండి శాసనమండలి ఎన్నికైన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అనురాధకు కూడా అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి శాసనమండలికి బీసీ వర్గానికి చెందిన మహిళను పోటీ చేయించి గెలిపించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. రాబోయే సాధారణ ఎన్నికల్లో కొత్తపేట నియోజవర్గంలో ఉన్నటువంటి వెనుకబడిన కులాలు ఒకే తాటిపై వచ్చి ఈ నియోజకవర్గంలో బండారు సత్యానందరావుని గెలిపించుకోవాలని తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కేత శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాసా విజయ సాగర్, మానే గోవిందు, కడలి లచ్చన్న, అత్తిలి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి చిన్నారావు, మసకపల్లి శ్రీను, కట్ట వెంకటేశ్వర్లు, పోలవరపు శ్రీనివాస్, కట్ట వెంకటేశ్వర్లు, దొడ్డిపట్ల చంద్రరావు, కొండేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టెప్ అధ్వర్యాన విజయవాడలో ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-కాట్రేనికోన: స్టెప్ జాతీయ సమితి ఆద్వర్యంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నాయకత్వాన విజయవాడలో శిక్షణ ఇస్తారని రాష్ట్ర సమితి సభ్యులు విత్తనాల వెంకటేశ్వరరావు తెలిపారు. విద్యార్థులు, యువకులలో అంతర్గత శక్తి సామర్ధ్యాలను వెలికి తీసి ఆత్మ న్యూనతా భావాలు పోగొట్టి ఆత్మ విశ్వాసం నింపి మంచి సమాజం నిర్మించాలనే లక్ష్యంతో సమితి ఉచిత వక్త శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలి, విజయాలు ఏవిధంగా సొంతం చేసుకోవాలి. అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు పూర్తిగా ఉచితమని, మంచి వక్తలుగా మారాలని కోరుకునేవారు, ఆసక్తి వున్నవారు తమ పేర్లను 9030644440 నంబర్‌కు ఫోన్ చేసి ముందుగా నమోదు చేసుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు దేవరపల్లిలో డాక్టర్ కాశి హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన సాయి శ్రీమల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు కరుటూరు శ్రీనివాస్, యాగంటి సాయిబాబు, నందిగం బుల్లి రాజు, కరుటూరి బాలాజీ, యాగంటి సుబ్రహ్మణ్యం, పిసుకుల చంద్ర, పిన్నమనేని రవిచంద్ర పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రూపిక నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-అనపర్తి: శ్రీరామ నవమి ఉత్సవాలు పురస్కరిం చుకొని ఆదివారం స్థానిక పాత ఊరిలోని కమ్మవారి రామా లయ ఆవరణలో ఏర్పాటు చేసిన రూపిక కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. రాముడు, విష్ణుమూర్తి గీతాలకు రూపిక కూచిపూడి నృత్యరూపకంలో నర్తించిన తీరు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా, రాష్ట్రస్థాయిలో కూచిపూడి నృత్య ప్రదర్శనలిచ్చిన అనపర్తి కి చెందిన రూపిక లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, అనేక ధార్మిక సంస్థల అవార్డులు పొందినట్లు వల్లూరి భార్గవ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమా రామలింగేశ్వర ఆలయ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డి సతీష్, చాట్రాతి సత్తిబాబు, చాట్రాతి వీర మోహన్ రావు దంపతులు పాల్గొన్నారు.

గోకవరం జాతీయరహదారిపై బ్రిడ్జి

విశాలాంధ్ర-గోకవరం: గోకవరంలో ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. గోకవరం మీదుగా నూతనం గా జాతీయ రహదారి 516 నిర్మాణం జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. దీనిలో భాగంగా బ్రిడ్జి నిర్మాణం చేయాలనీ నివేదిక ప్రకారం జాతీయ రహదారి శాఖా నుండి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. సాంకేతిక రిపోర్టు, టెండర్ ప్రాసెస్ మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కారీ, అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

విశాలాంధ్ర-అంబాజీపేట: మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన సయ్యద్ గౌసియా బేగం ఇటీవలే అనారోగ్యం పాలై చికిత్స పొందారు. స్థానిక శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు 55 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సయ్యద్ గౌసియా బేగం కుటుంబ సభ్యులకు ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, ఎంపీటీసీ సయ్యద్ వలీ, కుసుమే వరలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు.

4న వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-రాజోలు: మండలంలోని మంగెన గంగయ్య తెలగ కళ్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో నిమ్మగడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని డ్వాక్రా మహిళలకు వైయస్సార్ ఆసరా మూడో విడత చెక్కును పంపిణీ చేస్తారని తెలిపారు. మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కాట్రేనికోన సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర-కాట్రేనికోన: మూడు దశబ్దాల కాలంగా కాట్రేనికోన స్మశాన వాటికకు వెళ్ళే ఉప్పుకాలువ రహదారి అధ్వానంగా మారడంతో గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్‌గా ఎన్నికైన గంటి వెంకట సుధాకర్ అనతికాలంలోనే స్మశాన వాటికకు పక్కా గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేశారు. గ్రామ ప్రజల చిరకాల సమస్యను తీర్చడంతో స్థానికంగా హర్షం వ్యక్తమౌతోంది. ఆదివారం ఉదయం గ్రామ గణేష్ శెట్టిబలిజ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ నివాసం వద్ద ఆయనను దుస్సాలువుతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ శెట్టి బలిజ సంఘ అధ్యక్షులు కొప్పిశెట్టి ఆనందరావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఇళ్ళ సత్తిబాబు, బొక్క బ్రహ్మయ్య, గుత్తుల సూరిబాబు, పితాని వెంకట్రావు, మట్టపర్తి సత్యనారాయణ, గుత్తుల అప్పాజీ, దొమ్మేటి చిన్ని పాల్గొన్నారు.

రేపు సీపీఐ రాజోలు నియోజవర్గ సదస్సు

విశాలాంధ్ర-రాజోలు: భారత కమ్యూనిస్టు పార్టీ రాజోలు నియోజకవర్గస్థాయి సదస్సు ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 9 గంటలకు మలికిపురం నారాయణ డైట్ కాలేజీలో జరుగుతుందని సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జ్ దేగ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు హాజరవుతారని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాజోలు నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని ఈ సదస్సులో రూపొందించబడును. నియోజకవర్గంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు సభ్యులు సానుభూతిపరులు హాజరు కావాలని రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

టేకీలో మట్టల ఆదివారం ర్యాలీ

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా మండలంలోని టేకిలో మట్టల ఆదివారం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. టేకి ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో సంఘస్తులు గ్రామ వీధుల్లో ర్యాలీ చేశారు. మట్టల ఆదివారం ప్రాశస్త్యాన్ని వివరిస్తూ నినాదాలు చేశారు. ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.